17 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం, 6 జూలై 2024

జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే నాయకర్

నరసాపురం,మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సినాగరాణిని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం భీమవరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పూలబొకే ఇచ్చి నర్సాపురం నియోజకవర్గ అభివృద్ధికి సహకార అందించాలని నాయకర్ కోరారు.

పేకాట రాయుళ్లను పట్టుకున్న పోలీసులకు రివార్డులు

ఏలూరు,మేజర్ న్యూస్: చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంగుటూరు మండలం కంసాలి గుంట 2023 జనవరి 6వ తేది పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి పేకాట నిర్వహిస్తున్న 23 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకున్న పోలీసులకు జిల్లా ఎస్‌పి డి.మేరి ప్రశాంతి రివార్డు అందజేశారు. పేకాట రాయుళ్ల వద్ద నుండి సుమారు రూ.8,లక్షల45వేలు 2023 డిశంబర్ 29వ తేదిన కోర్టు వారి ఎదుట హాజరు పరచగా న్యాయస్థానం ఒక్కొక్కరికి రూ.300లు జరిమానా విధించారు. న్యాయస్థానం వారు చేబ్రోలు పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పేకాట శిబిరాలపై దాడుల్లో నిర్వహించిన దానిపై కోర్టు పోలీస్ సిబ్బందికి రూ.1లక్ష 65 వేలు రివార్డు ఇచ్చారు. శుకవ్రారం ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి చేబ్రోలు పిఎస్‌లో పనిచేస్తున్న సిబ్బందికి న్యాయస్థానం వద్ద నుండి రాబడిన చెక్కులను అందచేసి అప్పటి చేబ్రోలు ఎస్ఐ స్వామిని సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

యుద్ధ ప్రాతిపదికన

పంట కాల్వలు, డ్రైన్ల పనులు

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

వెలగపూడి/పాలకొల్లు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పంట కాలువలు, డ్రైన్లలో పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర జల వనరులశాఖమంత్రి నిమ్మలరామా నాయుడుఅధికారులను ఆదేశించారు. తూడు, కాడ, సిల్ట్ తొలగింపుకు సంబంధించి 795 పనులకు అనుమతులుఇచ్చినట్లు చెప్పారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం జలవనరుల శాఖ ఈఎన్సీ, ఎస్ఈలతో మంత్రి రివ్యూ సమావేశం నిర్వహించారు. జలవనరుల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిసాయిప్రసాద్,సలహాదారులు వెంకటేశ్వ రరావులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం ప్రతి ఎకరంకు నీరు అందెందుకు కాలువలు, డ్రైన్లలో పూడికి తీసేందుకు, లాకులు షట్టర్స్ గేట్లను మరమ్మత్తులకు ఎస్టిమేషన్స్ తయారు చేయాలన్నారు. ఖరీఫ్ పంటకు సాగునీరు సక్రమంగా అందించుటకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నాగార్జునసాగర్ ఆయకట్టు, కృష్ణా డెల్టా ప్రజలకు తాగునీరు కొరతను తీర్చడానికి ప్రత్యామ్నాయ మార్గాలు చూస్తున్నామని మంత్రి నిమ్మల తెలిపారు. గత ప్రభుత్వంలో మాదిరిగా అన్నమయ్య, గుండ్లకమ్మ, పులిచింతల వంటి ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోవడం వంటివి పునరావృతం కాకూడదన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన కొద్దిపాటి ఇరిగేషన్ బడ్జెట్‌ను వైసీపీ నాయకుల అవినీతి ఖాతాలో నింపుకోవడానికి సరిపోయిందన్నారు. ఐదుసంవత్సరాల జగన్ పాలనలో కాలువలు డ్రైన్లలోఒక్కతట్టమట్టి కూడా పూడికి తీయలేదని మంత్రి రామానాయుడు ఆరోపించారు. లాకులకు మరమ్మ తులు గ్రీజు వంటి మెయింటెనెన్స్ కూడా చేయలేనివారు పోలవరం గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.

పిఎం అవార్డుల కోసం కేంద్ర బృందానికి ఇచ్చిన

నివేదికపై సమీక్ష

ఏలూరు,మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి అవార్డులు-2023కోసం జిల్లాలోని వివిధ శాఖల అధికారులు కేంద్ర పరిశీలన బృందానికి అందించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి శుక్రవారం అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో శ్రేష్టత కోసం ప్రధాన మంత్రి అవార్డులు 2023-ఎంపికలో భాగంగా జిల్లాలో గతనెలలో పర్యటించిన కేంద్ర బృందం పరిశీలించిన అంశాలను అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర బృందం జిల్లాలోని ప్రధాన మంత్రి అవాస్ యోజన, హర్ గర్ జల్ యోజన, మిషన్ ఇంద్రధనుష్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్యయోజన, ప్రధాన మంత్రి ఉజ్వలయోజన,పిఎం స్వానిధి, ప్రధాన మంత్రి మాతృవందనయోజన,పిఎం విశ్వకర్మయోజన, పిఎం ముద్రయోజన, ప్రధానమంత్రి పోషణయోజన, తదితర పథకాలు అమలు చేస్తున్న సంబంధింత శాఖలఅధికారులు కేంద్రబృందం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించిన అంశాలను,ఆయా పథకాల అమలుపై కేంద్ర బృందానికి తాము అందించిన సమగ్రసమాచారాన్ని కలెక్టర్‌కు తెలియజేసారు. సమావేశంలో హౌసింగ్ పిడి కె.రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇఎన్ వివి.సత్యనారాయణ, డియంహెచ్ఓ డా.శర్మిష్ట, డిఇఓ అబ్రహాం,డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్.రాజు, ఐసిడిఎస్ పీడీ పద్మావతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జియం ఆదిశేషు,ఎల్‌డిఎం నీలాద్రి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన మంచినీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

కేపి పాలెం నార్త్ కుళాయి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్

మొగల్తూరు,మేజర్‌న్యూస్ : కేపి పాలెం నార్త్ గ్రామంలో గల రక్షిత మంచినీటి సరఫరా విభాగాన్ని, మంచినీటి చెరువును, నియోజకవర్గం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సమయానికి త్రాగునీరు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే నాయకర్ దృష్టికి తీసుకురాగా, అధికారులను వివరణ కోరి, పలు విషయాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ,గ్రామాల్లోని ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందిచడమే ప్రభుత్వం లక్ష్యమని ,ప్రజలు ఎటువంటిఇబ్బందులు పడకుండా,త్రాగునీరు అందించడా నికి కృషి చేస్తామని అన్నారు. మంచినీటి సరఫరా విభాగంలో ఫిల్టర్ బెడ్లు,ఇతరపరికారాలను క్షుణ్ణంగాపరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, సచివాలయం సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

- అధికారులకు ఎమ్మెల్యే చింతమనేని ఆదేశం

పెదవేగి,మేజర్‌న్యూస్: దుగ్గిరాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం కూటమి నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు,అధికారులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చాలు అందించి, శాలువాలతో సత్కరించారు. గ్రామాల్లో ఉన్న తమ సమస్యలను ఎమ్మెల్యేకి విన్నవించుకున్నారు. ప్రజల కష్టాలను,సమస్యలను సవినయంగా ఆలకించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ తమది ప్రజా ప్రభుత్వం అని, అవినీతి అక్రమాల కోసమే రాజకీయాలు చేసిన వైసిపి నాయకులు లాగా కక్ష సాధింపు రాజకీయాలు తాము చేయటలేదని అన్నారు. కరడుగట్టిన వైసిపి నాయకులు, కార్యకర్తలు సైతం సామాజిక ఫించన్లకు అర్హత కలిగి ఉంటే వారికి కూడా ఫించన్లు అందించి అండగా ఉంటామని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం సమస్యల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులకు తగిన సూచనలు జారీ చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ

భీమడోలు,మేజర్‌న్యూస్ : గుండుగొలను నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన అధ్యక్షులుగా కొక్కిరపాటి నాగరాజు ఎంపికయ్యారని ప్రతినిధులు తెలిపారు. గుండుగొలను నాయి బ్రాహ్మణ సామాజిక భవనం వద్ద శుక్రవారం సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికలలో నూతన అధ్యక్షులతో పాటు ఉపాధ్యక్షులుగా కె. విశ్వనాథం, కార్యదర్శిగా తుమ్మలపూడి శ్రీనివాసరావు, కోశాధికారిగా ఎ. శ్రీనివాసరావు ఎన్నికయ్యారని సంఘ ప్రతినిధులు తెలిపారు.

వివాహతుడిని ప్రేమించి ప్రాణం మీదకు తెచ్చుకున్న యువతి

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: ఒక యువతి వివాహతుడిని ప్రేమించింది కుటుంబ సభ్యులు కాదనడంతో ఆ యువతి ఆత్మహత్యాయత్నానికి వడిగట్టిం ది. మారుతున్న సమాజంలో దిగజారు తున్నవిలువలు. భారతదేశంలో కుటుంబ వ్యవస్థకుపెద్దపీటవేసి మనఆచారం, మాన వత్వం మంట కలుస్తుంది. వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరం జిల్లా నిడదవోలు గ్రామానికి చెందిన బాదంపూడి మమత 22 ఏళ్ల యువతి కపిలేశ్వరంకి చెందిన తాతపూడి రాజేష్‌ను రెండు సంవత్సరాలుగా ప్రేమిస్తుంది. మమత తాడేపల్లిగూడెం సాహితీకృష్ణ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్నది. గతంలోనే వివాహమైన రాజేష్‌తో మమత కు పెళ్లి చేయడానికి మమత తల్లిదండ్రులు నిరాకరించారని ఫలితంగా మనస్థాపం చెందినమమత ఉరేసుకొని ఆత్మహత్యనికి ప్రయత్నించినట్లుగా సమాచారం. విషయం తెలుసుకున్న హాస్పిటల్ యాజమాన్యం కొన ఊపిరితో ఉన్నమమతాకు వైద్యంఅందించారు. కానీ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం మరో హాస్పిటల్‌కి తరలిస్తున్నట్లు వైద్యులు చెపుతున్నారు. ఆసుపత్రి సిబ్బందిఇచ్చిన సమాచారం మేరకు పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం, పట్టణ ఎస్సై సుధాకర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

సీఎం చంద్రబాబుతో కలిసి పలువురు కేంద్ర మంత్రులతో ఎంపీ 'పుట్టా' భేటీ

న్యూఢిల్లీ /ఏలూరు, మేజర్ న్యూస్ : కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్‌ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 3 రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ సహచర పార్లమెంట్ సభ్యులు,రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులతో కలిసి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్ తో భేటీ అయ్యి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబందించిన డిఫెన్స్(రక్షణశాఖ) ప్రోజెక్టుల పైన, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపైన చర్చించినట్టు తెలిపారు. నిర్మలా సీతారామన్,నడ్డాతో భేటీ - కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జేపీ నడ్డా ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సహచర ఎంపీలతో కలిసి ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం సమావేశమ య్యారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన సమస్యలపై చర్చించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈరోజు ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్,సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్,కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయి రాబోయే పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి ప్రాధాన్యతను ఇస్తూ నిధులు కేటాయించాలని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపైనా చర్చించడం జరిగింది.

నేడు భీమడోలులో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం

భీమడోలు,మేజర్‌న్యూస్ : ప్రపంచ జూనోసిస్ దినోత్సవం పురస్కరించుకొని భీమడోలు ప్రాంతీయ పశు వైద్యశాల పరిధిలోని అన్ని పశువైద్యశాలల వద్ద ఉచిత ర్యాబీస్ నిరోధిక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని 6వ తేదీ శనివారంనిర్వహించనున్నట్లుభీమడోలు సహాయ సంచాలకులు డాక్టర్ ఇకుర్తి సాయి రమేష్ తెలిపారు. సాధారణంగా పశువుల నుంచి,కుక్కల నుంచి ర్యాబిస్ వ్యాధి మనుషులకు సోకి ప్రాణాంతకం గా మారుతుందని సహాయ సంచాలకులు తెలిపారు. ప్రాంతీయ పశు వైద్యశాలపరిధిలోనిభీమడోలు,ద్వారకా తిరుమల,ఉంగుటూరు, నిడమర్రు మండలాలకు చెందిన అన్ని పశు వైద్యశాల ల వద్ద ఉచిత ర్యాబిస్ నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా కుక్కలకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పశువైద్యశాల ల వద్ద కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని కుక్కలు పెంపకం దారులు, యజమానులు పశువైద్య శాల వద్ద కొనసాగే ఉచిత ర్యాబిస్ నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమ సేవలను వినియోగించుకోవాలని భీమడోలు సహాయ సంచాలకులు కోరారు.

విప్లవ వీరుడు అల్లూరికి ఘన నివాళులు

ఏలూరు,మేజర్‌న్యూస్: స్థానిక అశోక్ నగర్‌లోని అశోకవర్ధని పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి సహాయ ప్రధానోపాధ్యాయురాలు పి హైమావతి పూలమాల వేసి జోహార్లర్పించారు. అల్లూరి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ఈ ఆదిశేషు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం భావితరాలకు ఆదర్శనీయమని స్ఫూర్తిదాయకమని వారి ఆశయ సాధన కోసం కృషి చేయటమే వారి నిజమైన నివాళులని వారు కొనియాడారు. అశోకవర్ధని పాఠశాలలోని విద్యార్థుల ను ఉత్తేజపలుచుటకు పాడుదమా స్వేచ్ఛా గీతం ఎగరే యుదమా జాతి పతాకం దేశభక్తి గీతాన్ని ఆ లాపించారు మన్యం గుండెల మంటై రగిలిన విప్లవ జ్యోతి స్ఫూర్తి గని గుండు కేదురుగా గుండెను నిలిపిన తెలుగు సింగముల తెగువగని గీతాన్ని ఆలాపించి ఉత్తేజం కలిగించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పినాగమణి,ఆర్ స్వరూప రాణి,విద్యార్థి నీ విద్యార్థులు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమ ఘనంగా నిర్వహించారు.

రూ.10 కోట్లతో లింకు రోడ్లు నిర్మాణం

- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: మార్కెట్ యార్డ్‌లో ఏడాదికి రెండు కోట్లతో అనుసంధాన రహదారులనిర్మాణానికిచర్యలు తీసుకుంటా మని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. శు క్రవారం తాడేపల్లిగూడెం మండలం పడాల మార్కెట్ యార్డ్ ను ఆయన తనిఖీచేశారు. ఈసందర్భంగాఆయనమీడియాతో మాట్లాడు తూ ఐదేళ్లలో రూ.10కోట్లతో లింక్‌రోడ్లు నిర్మిస్తామన్నారు. అవసరమైతే సీఎం చంద్రబాబును మరిన్ని నిధులు కోరతామన్నారు. అధికారులు రైతాంగ శ్రేయస్సు కోసంపనిచేయాలన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. మార్కెట్ యార్డ్ ను ఆకస్మికంగా తనిఖీ చేస్తా అని ఏమైనా తేడాలు ఉంటే ఉపేక్షించేది లేదన్నారు. అవినీతికి పాల్పడితే ఊరుకోమని హెచ్చరించారు. రైతాంగానికి మేలైన సేవలుఅందించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆయన వెంట ఏఎంసీ గ్రేడ్-1 కార్యదర్శి ఎంఎన్‌వి ప్రభాకర్, కూటమి నాయకులు ఉన్నారు.

ముంపు మండలాలను వదులుకోవద్దు

- నేడు జరిగే తెలుగు రాష్ట్రాల సిఎంల సమావేశంపై చలసాని సూచనలు

పాలకొల్లు,మేజర్ న్యూస్: ఈనెల 6 శనివారం హైదరాబాద్‌లో 2 రాష్ట్రాల మధ్య విభజన హామీల గురించి ఇరువురు సిఎంలు చర్చిస్తారని ఎట్టి పరిస్థితుల్లోనూ 7మండలాలు గాని,5 ముంపు గ్రామాలు తెలంగాణకు వదులుకోవద్దుఅని ప్రత్యేక హోదా,విభజన హామీల సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ చెప్పారు. ఆయన శుక్రవారం పాలకొల్లులో మేడికొండ శ్రీనివాస్ గృహంలో మీడియాతో మాట్లాడారు. ముంపు గ్రామాల సమస్యను ఇరు రాష్ట్రాలు ఎపుడో పరిష్కారం చేసుకోవలసి ఉందని అయితే కేంద్రం ప్రభుత్వం దీనికి అడ్డుగాఉందన్నారు. 2014 లోనే కెసిఆర్, చంద్రబాబులు ముంపు గ్రామాల సమస్య పరిష్కారంకు అడుగులు పడిన ప్రెస్టేజికి వెళ్లి సమస్య పరిష్కారం కాలేదని చెప్పారు. ఉమ్మడి జలాలు, ఉన్నత విద్య సంస్థల్లో ఎపికి 58 శాతం వాటా అని సుప్రీం కోర్టు తీర్పు చెప్పిన దానిని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయలేదని చెప్పారు. భద్రాచలంతో కూడిన పాత తూ.గో జిల్లా ఆంధ్ర కు తిరిగి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

దేశంలో ఆర్థిక పరిస్థితిలు మెరుగవుతున్నాయని అయితే ఇరుతెలుగు రాష్ట్రాల మధ్య విభజన హామీలు నెరవేరక ఆర్థికంగా ఎదగడం లేదని సమితి పాలకొల్లు కన్వీనర్ డా కెఎస్పిఎన్ వర్మ చెప్పారు. ఇంకా మీడియా సమావేశంలో మేడికొండ శ్రీనివాస్, పడాల ఆంజనేయులు పాల్గొన్నారు.

అభ్యర్థులందరూ ఎన్నికల వ్యయ వివరాలందించాలి

– జిల్లా కలెక్టర్‌తో పరిశీలకుల భేటీ

ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు షేరింగ్ జోర్దెన్ భూటియా,మేష్రమ్ గౌరవ్ మధుకర్,పి.కీర్తి నారాయణ్ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విని శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఖర్చుకు సంబంధించిన ఎన్నికల వ్యయ నివేదికలపై కలెక్టర్‌తో చర్చించారు. ఏలూరు జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసిందని పరిశీలకులు కలెక్టర్‌కు చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ తమ ఎన్నికల వ్యయ పూర్తి వివరాలు ధ్రువీకరించి నివేదికలు పూర్తి స్థాయిలో సమర్పించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కలెక్టర్ కు సూచించారు. ఈ విషయంపై వెంటనే రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులను తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశిస్తామని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు.

గురవాయిపాలెం రహదారికి మరమ్మతులు

కైకలూరు,మేజర్ న్యూస్: కలిదిండి మండలంలో గురవాయిపాలెం నుంచి పెద్దలంక వరకు ప్రధాన రహదారి అస్తవ్యస్థంగా మారి ప్రయాణికులు విద్యార్థులు ఆకా రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ మారటంతో రోడ్డుకి మోక్షం కలిగింది. ఆక్వా రైతుల సహకారంతో రహదారి మరమ్మత్తుల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇలాంటి దాతల సహకారం మరింత పెరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడపాలని కోరారు. గత ప్రభుత్వ పాలకులు ఇలాంటి అభివృద్ధి పనులు చేయలేదు. గతంలో రోడ్డు మరమ్మత్తులు చెయ్యటానికి ముందుకు వచ్చిన దాతలను చెయ్యకుండా అడ్డుకున్నారు. వారికీ పరిపాలించటం చేతకాకే ప్రజలకు మొహం చాటేసారన్నారు.

కొత్తదనం సంతరించుకున్న టిడ్కో నివాస కాలనీ

– మంత్రి రామానాయుడు ప్రత్యేక దృష్టి

పాలకొల్లు, మేజర్ న్యూస్: టిడ్కో గృహాల నివాస కాలనీ ప్రాంతం కొత్తదనం సంతరించుకుంటుంది. నిన్నటి వరకు చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, మురుగు గుంటలు, దుర్వాసన, అంధకారం వంటి పరిస్థితుల్లో కనిపించే కాలనీ నేడు కొత్త రూపు సంతరించుకునే దిశగా అడుగులు వేస్తుంది.సమస్యలుఒక్కొక్కటిగాపరిష్కారం అవుతున్నాయి .అందుకు మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక దృష్టి సాధించారు. వైసిపి ఐదేళ్ల పాలనలో కాలనీ ను నిర్లక్ష్యం చేయడంతో కనీస మౌలిక అవసరాలు తీరకపోవడంతో పాటు అనేక సమస్యలు తిష్ట వేసాయి. దీంతో కాలనీవాసులు నిత్యం అవస్థల అనుభవిస్తున్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటుమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్‌నిమ్మలరామానాయుడుఈకాలనీలో సమస్యలు పరిష్కరించేలా తొలి ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగా ఆయన కాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు.అక్కడప్రజలతో మమేక మవుతూ సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా ఆదేశాలు ఇచ్చారు. దీంతో దశలవారీగా సమస్యలు తీరుతున్నాయి. కాలనీ వాసులకు తాగునీటి సమస్య ఎదురుగాకాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలంటూ పురపాలక ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో మంచినీటి ట్యాంకర్ల ద్వారాకూడాతాగునీటి సరఫరా చేస్తున్నారు. మురుగు డ్రైన్లను బాగు చేశారు. మురుగునీరు ఖాళీ స్థలాల్లో నిల్వ లేకుండా పారిశుధ్య కార్మికుల పనులు చేశారు. పిచ్చి మొక్కలు చెత్తాచెదారం తొలగించారు. దీంతో ఆయా ప్రాంతాలు పరిశుభ్రంగా మారాయి. రాత్రి సమయంలో వీధి దీపాలు వెలిగేలా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. కాలనీవాసులు రేషన్ వాహనం వచ్చే సమయంలో ఇబ్బంది పడకుండాప్రత్యేకరేషన్‌దుకాణం ప్రారంభించ¯బడింది. ఇలా ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కారం అవుతుండడంతో కాలనీ వాసులు హర్షంవ్యక్తంచేస్తూ మంత్రిరామానాయుడుకు కృతజ్ఞతలు చేస్తున్నారు.

నాణ్యతతో ప్రభుత్వ గృహ నిర్మాణాలు

– హౌసింగ్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి

భీమవరం,మేజర్ న్యూస్: ప్రభుత్వం నిర్మించే గృహములు నాణ్యతతో ఉండేలా గృహ నిర్మాణ శాఖా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరు సి.నాగరాణి అన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 46వ హౌసింగ్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తొలుత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కేకును కట్ చేసి గృహ నిర్మాణ శాఖ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ అధికారులు సిబ్బంది ప్రభుత్వం పేదల కొరకు నిర్మించే గృహములు నాణ్యతతో ఉండేలా నిర్మించి, సమిష్టిగా పనిచేసి పశ్చిమగోదావరి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ముందుగా జిల్లా కలెక్టరుకు జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారులు పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గృహానిర్మాణ శాఖ ఇన్చార్జి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఈ.ఈ బి.వెంకట రమణ,వి.ఎన్.వేణు గోపాల్, డి.ఈలు ఎన్‌విఎస్ గోపాల్ రాజు, ఆర్.త్రిమూర్తులు, పి.వెంకటేశ్వరరావు, పి.శివరామరాజు, కెకెడిటి వరప్రసాదు,జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డి.రామకృష్ణ,ఏఈ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సీనియర్ నేత కొల్లు బాబురావు మృతి

నరసాపురం,మేజర్ న్యూస్: టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు,పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం అభివృద్ధి కోసం విశేషముగా కృషి చేసిన కొల్లు బాబురావు శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో సుమారు 25 ఏళ్లు నరసాపురం పట్టణ అధ్యక్షులుగా సేవలందించారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎటువంటి ప్రలోభాలకు పాల్పడకుండా పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన బాబురావు మృతి తీరనిలోటని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు,ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్,మాజీ ఎమ్మెల్యేలు కొత్తపల్లి జానకిరామ్, బండారు మాధవ నాయుడు అన్నారు. బాబురావుకు ముగ్గురు కుమార్తెలు కలరు. భార్య గతంలోనే చనిపోవడంతో స్థానిక 14వ వార్డులో ఆయన నివాసంలో ఒంటరిగానే ఉంటున్నారు. తెల్లవారుజామున అనారోగ్యంగా అనిపించడంతో 108 వాహనానికి ఆయన ఫోన్ చేసినట్లు, ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెల్లగా చికిత్స పొందుతూమరణించినట్లు తెలిపారు. అధికార తెలుగుదేశంలో పట్టణ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసినప్పటికీ ఎప్పుడు సైకిల్ పైన తిరిగేవారు. ఆయన మృతి తీరనిలోటని తెలుగుదేశం ఇన్చార్జి, పొత్తూరి రామరాజు అన్నారు.బాబురావు మృతదేహం పై తెలుగుదేశం జెండా కప్పి నివాళులర్పించారు. బాబురావు విలువలు కలిగిన వ్యక్తి అని,పార్టీ అభివృద్ధి కోసంసేవ మరువలేమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అన్నారు.శనివారం మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తామని బంధువులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మరణ వార్త తెలియగానే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సిబ్బందితో మాట్లాడారు.

విజయరాయిలో విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం

పెదవేగి ,మేజర్ న్యూస్ :పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృదేవోభవ ట్రస్ట్ ఆధ్వర్యంలోపరమహంస యోగానంద నేత్ర వైద్యశాల రాజమండ్రి వారి సౌజన్యంతో,విజయరాయి వాస్తవ్యులు కీ.శే.ఈడ్పుగంటి నాగభూషణం (సుందరయ్య) జ్ఞాపకార్థం విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహింపబడినది. ఐదువందల ఇరవైమంది విద్యార్థినీ విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు.పదిహేడు మంది విద్యార్థులకు ప్రత్యేక చికిత్సకు సిఫార్సు చేయడమైనది. మందులు, కళ్ళజోళ్ళనిమిత్తం,భోజన వసతి వల్లభనేని ప్రసాద్,ఈడ్పుగంటి గిరిబాబు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాతృదేవోభవ సేవా ట్రస్ట్ సభ్యులు కూచిపూడి సత్యనారాయణ,వేమా హరి నారాయణ,అడుసుమిల్లి నిర్మల,పండరి నాథ్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని, ఎమ్.వి.రమణ, ఇతర ఉపాధ్యాయులు సహకరించారు.వల్లభనేని ప్రసాద్,గిరిబాబు ,ట్రస్టు సభ్యులు వైద్య శిబిరం నిర్వహించడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

తక్షణమే చింతలపూడి - టి.నర్సాపురం రోడ్లు మరమ్మతులు

– ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు సామాజిక కార్యకర్త నాసర్ పాషా వినతి

టి.నర్సాపురం,మేజర్‌న్యూస్: తీగలవంచ నర్సాపురం మండల పరిధిలోనిప్రధానరహదారిమరమ్మతులు,ఇతరసమస్యలు పరిష్కరించాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి సామాజిక కార్యకర్త నాసర్ పాషా వినతి పత్రం సమర్పించారు.పోలవరం నియోజకవర్గం పరిధిలోని టీ.నర్సాపురం మండల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీ.నర్సాపురం గ్రామస్తులు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి శుక్రవారం సాయంత్రం జీలుగుమిల్లీ మండలం బరింకలపాడులోని ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఎస్‌డి నాసర్ పాషా మాట్లాడుతూ టి.నర్సాపురం – చింతలపూడి ప్రధాన రహదారి వాహనదారుల పాలిట ప్రమాదభరితంగాతయారైందని అన్నారు. విద్యార్థిని,విద్యార్థులు కూడా ఇదే రోడ్‌లో ప్రయాణిస్తున్నారని,ఈ గుంతలలో బస్సులు నడపాలంటే, మరమ్మతులకు డ్రైవర్లు భయపడి ఎంతో ఉపయోగకరంగా ఉన్న హైదరాబాద్ సర్వీస్ రద్దుకు ఆర్టీసీ యాజమాన్యం ప్రయత్నం చేస్తున్నారని కూడా తెలిసిందన్నారు.చింతలపూడి నియోజకవర్గ పరిధిలో రోడ్డు అయినప్పటికీ శాసనసభ్యులుగా రోడ్డు మరమ్మతులతో పాటు, వెడల్పుకు మీరు కృషిచేయాలనికోరుతున్నామన్నారు. టీ.నర్సాపురం బంధం చర్ల,టీ నర్సాపురం గండిగూడెం,టీ నర్సాపురం,జీలుగుమిల్లి, బండి వారిగూడెం,రుద్రకోట రాజుగూడెం,ప్రధాన రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. ప్రత్యేకించి టీ నర్సాపురంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో బంధంచర్ల కు వెళ్లే ప్రధాన ద్వారం వద్ద వర్షపు నీరు భారీగా నిలిచిపోయి పంట కాలవను తలపిస్తోందనీ చెప్పక తప్పదని నాసర్ పాషా వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడపా నాగరాజు నవీన్, తేజ, టి నర్సాపురం గ్రామస్తులు మాదంశెట్టి ప్రభాకర్ తాతారవి,బైగానిరామచందర్‌పాల్గొన్నారు.

స్త్రీల విద్య కోసం దోహద పడిన మూర్తిరాజు దంపతులు

ఏలూరు,మేజర్ న్యూస్: స్త్రీలకు సరైన ఉన్నత విద్యా అవకాశాలులేని సమయంలో 1953 సంవత్సరంలో స్త్రీ విద్యకి ఒక కళాశాల ను స్థాపించి మహిళలకు నాణ్యమైన విద్యను ప్రయత్నం చేసిన వారు సెయింట్ ఆన్స్ సంస్థకు చెందిన కన్యా స్త్రీలు అని,ఆ ఆలోచనకు తమ వంతు సహాయ సహకారాలు అందించిన వారు స్వాతంత్ర్య సమరయోధులు,కీర్తిశేషులుమూర్తి రాజు, వారి సతీమణి చింతల పాటి సత్యవతి దేవి అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సి పేర్కొన్నారు. స్థానిక సెయింట్ థెరీసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలలో జూలై 5వ తేదీన కళాశాల 71వ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సిస్టర్ మెర్సీ తన ప్రసంగంలో తమ కళాశాల ప్రారంభానికి రాజకీయంగా, సామాజికంగా పలుకుబడి కలిగిన మూర్తి రాజు సహాయ సహకారాలతో స్థాపించినందుకుగాను వారి సతీమణి చింతలపాటి సత్యవతి దేవి సెయింట్ థెరెసా మహిళా కళాశాలగా పేరును నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. కళాశాలలో విశేషంగా కృషిచేసిన మదర్ క్లేమాంజాని, వారికి సహాయం చేసిన చింతలపాటి సత్యవతి దేవి, మూర్తి రాజును, పదవీ విరమణ చేసిన ప్రధాన ఆచార్యులను స్మరించుకున్నారు. కార్యక్రమాన్ని న్యూట్రిషన్ విభాగాధిపతి డాక్టర్ పి.జ్యోతి కుమారి, అధ్యాపకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ మరియా క్రిస్టియ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సిస్టర్ సుశీల, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి

– ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామి

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: భవననిర్మాణ కార్మికుల సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఏరియా తాపీ వడ్రంగి సెంటరింగ్ రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ , ఎఐటీయూసి నాయకులు శుక్రవారం ఎమ్మెల్యేని కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించడం,ఐదేళ్లుగా బోర్డులో పెండింగులో ఉన్న క్లేయిములను పరిష్కరించాలని,బోర్డును పటిష్టం చేయాలని వినతిపత్రంలో కోరారు. బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని,ఆర్థిక సమస్యలను అవగాహన చేసుకుని చక్కదిద్దడానికి తమకు కొంత సమయం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్ , కార్యనిర్వాహక అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, కార్యదర్శి అత్తిలి బాబీ, కోశాధికారి కోడే సాయి బాలాజీ, భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ , జిల్లా ఉపాధ్యక్షులు అంకం భాస్కరరావు , యూనియన్ నాయకులు శెట్టి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లాతో నేతల భేటీ

ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: మంగళగిరి పార్టీ ఆఫీసులో శుక్రవారం ఉదయం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షులు దూండి రాజేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి స్వామివారి దుశాల్వాతో సత్కరించి ప్రసాదాలను మెమెంటోను అందజేశారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూరాకులబుజ్జి,యిమ్మడి రత్నాజీ గువ్వల మావుళ్ళరావు వున్నారు.

10న ఏజెన్సీ ప్రాంత గిరిజనుల సమస్యపై ధర్నా

– అసమానతలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్: సమాజంలో జరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా,ప్రభుత్వాలుఆలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తమ యువజన సంఘం పనిచేస్తుందని జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యదర్శి సహాయ కార్యదర్శి గురుగుంట్లర్ల ప్రసాద్ రెడ్డి తగరం బాబురావు అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ డివిజన్ కమిటీ సమావేశం కెచ్చెల పోతిరెడ్డి అధ్యక్షతన మంగయ్య పాలెం గ్రామంలో శుక్రవారం సమావేశంజరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రసాద్ రెడ్డి,తగరం బాబురావు మాట్లాడుతూ ఏజెన్సీలో ని గిరిజన గ్రామాలకు వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గాలు లేక ఆదివాసి గిరిజనులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మారుమూల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేక గిరిజనులు చీకట్లోనే జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలియజేశారు. వర్షాకాల సీజన్లోదోమలు విపరీతంగా పెరిగిపోయి గిరిజనులు రోగాల బారిన పడుతున్నారని పట్టించుకోని అధికారులు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో ఉన్న పలు సమస్యలపై ఈనెల 10వ తేదీన ఐటిడిఏ వద్ద ప్రగతిశీల యువజన సంఘం,పివైఎల్ఆధ్వర్యంలోర్యాలీ ధర్నా నిర్వహిస్తున్నామని యువతీ యువకులు ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ సీనియర్ నాయకులు కట్టం నాగేశ్వరరావు, కొమరం నాగార్జున కె.నడిపి రాజు,గర్సికూటి లక్ష్మినారాయణ,నడపాల ముక్కారెడ్డి,గురుగుంట్ల బాబురావు,మురళి, కట్టంసిరామరాజు. పోనేం రాము, తదితరులు పాల్గొన్నారు.

రహదారుల మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి

భీమవరం,మేజర్ న్యూస్: జిల్లాలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల ప్యాచ్ వర్క్ లను వెంటనే చేపట్టి, ప్రమాదాలను నివారించాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై జిల్లాలోని రహదారుల స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ రహదారులలో గుంతలను వెంటనే పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.గుంతలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని ఈ విషయమై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మరమ్మత్తులు చేపట్టాలన్నారు.నిర్మాణంలో ఉన్న రహదారులను వేగవంతంగా పూర్తి చేయాలని, అలాగే కల్వర్టుల మరమ్మత్తులపై శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో అత్యవసరంగా చేపట్టాల్సిన రోడ్ల నిర్మాణాలు, మరమ్మత్తులకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్ అండ్ బిఅధికారి ఎల్.లోకేశ్వరరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరావు, సంబంధిత శాఖల డి.ఇలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

– మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు : డీఎస్పీ జి.లక్ష్మయ్య

పెదవేగి,మేజర్ న్యూస్ : హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఇకపై ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ను ధరించి వాహనాలను నడపాలని నూజివీడు డీఎస్పీ జి.లక్ష్మయ్య చెప్పారు. పెదవేగి పోలీస్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు తలకు సంబంధించిన గాయాల కారణంగా సంభవిస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని కోర్టు ఇచ్చిన ఆదేశాలను శనివారంనుంచే అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. తొలుత పోలీస్ శాఖనుంచే ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని. ద్విచక్రవాహనం నడిపే ఒక్కరూ హెల్మెట్ ధరించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించాల్సిందిగా పేర్కొంటూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,కళాశాలల విభాగాధిపతులకు నోటీసులు పంపిస్తున్నామని తెలిపారు.కొంతమంది చిన్నపిల్లలు ద్విచక్రవాహ నాలను నడుపుతున్నారని, కనీస వయస్సులేని వారు ద్విచక్రవాహనాలను నడిపితే ఇకపై జరిమానాతోపాటు వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని,వాహనాన్ని సీజ్‌చేస్తామని డీఎస్పీలక్ష్మయ్య హెచ్చరించారు.

ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

ఏలూరు,మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ ధరించడం ద్విచక్రవాహన దారులకు క్షేమమని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోవున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవనంలో ట్రాఫిక్,ట్రాన్స్ ఫోర్ట్ అధికారులైన ట్రాఫిక్ సిఐ కె.శ్రీనివాసరావు, ఆర్టిఓ కె.శ్రీహరి లతో కలిసి హైకోర్టు ఆదేశాలను అనుసరించి ద్విచక్ర వాహనదారుల భద్రతకు సంబంధించి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా యువత ద్విచక్రవాహనం అతివేగంగా నడపడం, హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదం జరిగి మరణించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబ యజమాని, యువత, మరి ముఖ్యంగా విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆకుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని,అతివేగం ప్రాణానికి ముప్పుని తెలుసుకుని వాహన నడపాలన్నారు.హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని అన్నారు.ఆర్ టిఓ కె.శ్రీహరి మాట్లాడుతూ వాహన దారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగివుండాలని, హెల్మెట్ ధరించివుండాలని, అతివేగాన్ని నియంత్రించుకోవాలని, వీటిని దిక్కరించి వాహన దారుడు ప్రయాణంచేస్తే కేసులు నమోదుచేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

నగర ప్రజలకు మంచినీటి కొరత రాకుండా చూడాలి

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు కోటదిబ్బ ఎస్ఆర్‌వన్ వద్ద ఏఐటియుసి అనుబంధ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ 35వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ పతాకాన్ని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.అదేవిధంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి మాజీ డిప్యూటి మేయర్ చోడే వెంకటరత్నం పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో ముఖ్యంగా నగర ప్రజానీకానికి మంచినీటి కొరత రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత వాటర్ సప్లై, వాటర్ వర్క్స్ ఉద్యోగ సిబ్బందిపై ఉందని అన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏలూరు కార్పొరేషన్‌లో సుమారు వెయ్యి మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బంది పనిచేస్తున్నారని, వారందరినీ సర్వీస్ సీనియార్టీ ప్రకారం రెగ్యులర్ చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎంఈ పి కొండలరావు, డిఈఈ తాతబ్బాయి, ఏఈ సాయి, యూనియన్ వ్యవస్థాపకులు చిలుకూరి రమేష్ కుమార్, జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు,యూనియన్ నాయకులు పివి రమణ, బి నారాయణరావు, ఎస్ఎంవిసుబ్బారావు పాల్గొన్నారు.